CAREERINDIA

Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# JSS-24-II

**प्रश्न-पत्र-II / PAPER-II**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

**मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.**

**मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code**

**I**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **I**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/ marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **I**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ____________________
: शब्दों में / in words ____________________

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ____________________ निरीक्षक के हस्ताक्षर : ____________________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ____________________

www.careerindia.com

CAREERINDIA

Language Code : **18**

# JSS-24-II

ప్రశ్న పత్రం–II

తెలుగు భాష సప్లిమెంట్

భాగము IV మరియు V

పరీక్ష పుస్తక సంకేతం **I**

**ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **I**. జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ______________________

: (అక్షరాలలో) ______________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ______________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ______________

Facsimile signature stamp of
Centre Superintendent ______________________

www.careerindia.com

CAREERINDIA

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only. →

www.careerindia.com

CAREERINDIA

## PART-IV
## LANGUAGE-I
## TELUGU

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 91 నుండి 99 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

కవిత్వానికి 1990లో నోబెల్ బహుమతి పొందిన మొదటి మెక్సికన్ కవి, రచయిత, దౌత్యవేత్త ఓక్టావియోపాజ్, మెక్సికో నగరంలో జన్మించారు. తల్లి జోసెఫెనా లోజానో ది స్పానిష్ సంతతి. తండ్రి ఓక్టానియో పాజ్ సొలోర్జనో, న్యాయవాది. మెక్సికో విప్లవకాలంలో జపాటాని సమర్థించారు. చెప్పుకోదగ్గ వ్యవసాయక సంస్కరణలు చేసారు. అప్పటి డైయాజ్ పాలనకు వ్యతిరేకి అయిన, ఎమిలియానో జపాటాకి కార్యదర్శిగా పనిచేశారు. వెదికి వెదికి జపాటా చంపబడ్డప్పుడు, దానికి భయపడి, పాజ్ కుటుంబమంతా కొన్నాళ్లబాటు అమెరికా వలసపోయారు. తాత ఇరెనివో పాజ్ విలేఖరి. నవలాకారుడు. బాల్యం నుండీ వయస్సుకు మించిన మేధావి కావడంతో తాతయ్య విస్తృత గ్రంథాలయంలోని పుస్తకాలు చదువుకుంటూ గడిపేవారు. అందులో ఏడువేల పుస్తకాల వరకూ ఉండేవి. అప్పుడు చదువుకున్న వోల్టెయిర్ రచనల మూలానే ఆయన నాస్తికులయ్యారని చెప్పకునేవారు. జీవితమంతా నిరంతరం చదువుతోనే ఉండేవారు.

యువకుడిగా ఉన్నప్పటి నుంచే కవి కావాలని కలలు కన్నారు. మెక్సికోలో చదువు పూర్తయాక ఉపకార వేతనం మీద, కవిత్వం కోసం పాజ్ అమెరికా వెళ్లారు. అప్పట్లో మెక్సికన్ అతర్యుద్ధం మూలాన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. వీరికి రాజకీయాల్లో రుచి ఎక్కువ. సమాజవాదిగా తనకు తానే ప్రకటించుకున్నారు.

1937లో స్పానిష్ అంతర్యుద్ధం శిఖరాగ్రానికి చేరుకున్నప్పుడు, ప్రజాతంత్రవాదిగా, స్టాలిన్ విరోధిగా అక్కడి రచయితలకు సంఘీభావంగా స్పెయిన్ వెళ్లారు. అప్పుడే పెళ్లి చేసుకున్న భార్య ఎలెనా గార్రోని తనతోబాటు వెంట తీసుకువెళ్లారు. వీరికి ఒక కుమార్తె గార్రో పేరుపొందిన నవలాకారిణి. సినిమా రచయిత్రి కూడా. 1937లో వివాహం చేసుకుని 1959లో విడాకులు తీసుకున్నారు. ఆ తరువాత భారతదేశంలో పరిచయమైన ఫ్రెంచి మహిళ మారీ జోస్ ట్రామిని, భారతదేశంంలోనే ఢిల్లీలోని తన నివాసానికి దగ్గర్లో వేపచెట్టు కింద వివాహం చేసుకున్నారు.

1938లో మెక్సికోకి తిరిగొచ్చాక పాజ్ స్వయాన ఒక సాహిత్య రాజకీయ పత్రికను నెలకొల్పారు. 19 ఏళ్లప్రాయంలో ఆయన మొదటి కవిత్వ సంపుటి 'అడవి చంద్రుడు' వెలువడింది. 1944లో గుగ్గెన్ హైం ఫెలోషిప్ పొంది, న్యూయార్క్‌లోను, సాన్‌ఫ్రాన్సిస్కోలోను, స్పానిష్ అమెరికన్ కవిత్వం చదివారు. అది ఉత్తర అమెరికా, మెక్సికన్ల నాగరికతలు తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడింది. 1950లో వచ్చిన ఆయన 'నిర్జనప్రదేశపు పద్మవ్యూహం' సంకలనానికి అదే నాంది. మెక్సికన్ – స్వభావం, చరిత్రకు వ్యాఖ్యానం, మానసిక ప్రభావం అందులో అద్భుతంగా చిత్రితమైనాయి. ఆధునికవాదం, అధివాస్తవికత ఆయన్ని ఎక్కువగా ఆకర్షించిన విషయాలు.

1945లో పాజ్ మెక్సికో దౌత్యసంబంధ విభాగంలో చేరి ఫ్రాన్స్, జపాన్, స్విట్జర్లాండ్‌లో వివిధ హోదాల్లో పనిచేసారు. 1962 నుండి 1968 వరకూ భారతదేశంలో మెక్సికో రాయబారిగా ఉన్నారు. మెక్సికో నగరంలో ప్లాజా ట్లాటెలోకో విద్యార్థుల

CAREERINDIA

పట్ల జరిగిన అమానుషాన్ని వ్యతిరేకిస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, తనకు తానే విధించుకున్న ప్రవాసంలోకి వెళ్లిపోయారు. 'వ్యాకరణవేత్త కోతి (రాజస్థాన్ పర్యటన ఆధారంగా నవల)', 'తూర్పు నిమ్నత (కవిత్వం)' ఈ రెండూ భారతదేశంలో ఉన్నప్పుడు రాసినవే. 1969లో కేంబ్రిడ్జ్‌లోను, 1971–72 మధ్య హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోను గడిపారు. ఆ తరువాత మెక్సికోకి తిరిగొచ్చి ప్లూరల్ సాహిత్య సాంస్కృతిక దినపత్రికను నడిపారు. 1976లో మరో మాసపత్రిక వ్యూల్టాను అదే పద్ధతిలో ప్రారంభించారు. ఈ రెండు పత్రికలు మెక్సికో సాహిత్య ప్రస్థానానికి గణనీయమైన సేవచేసాయి.

పాజ్ వామపక్ష భావాలున్నా అతివాదాన్ని, మానవహక్కుల హననాన్ని నిరసించేవారు. గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్‌ల అహింసావాదంతో ఏకీభవించినా నిర్మలమైన హింసను సమర్థించారు. 1976లో వచ్చిన 'ప్రత్యామ్నాయ ప్రవాహం'లో, తిరుగుబాటుదారుడు, విప్లవకారుడు, ఎదిరించేవాడి మధ్య ప్రత్యేకతల్ని స్పష్టంగా ప్రస్తావించారు.

పాజ్ రచనలు అనేక భాషల్లోకి తర్జుమా అయినాయి. ఎలియట్ వెయిన్ బెర్గర్ ఆయన రచనల్ని ఎక్కువగా ఆంగ్లంలోకి అనువాదం చేసారు. వీరి అనువాద కవితల సంకలనాలు హిందీ, బెంగాలీలో వచ్చాయి. 1937లో 'నీ స్పష్టమైన నీడ కింద ఇంకా ఇతర కవితలు', 1957లో 'లోపలి వృక్షం' మొదలైనవి వచ్చాయి. 1980 లో హార్వర్డ్, 1984లో న్యూయార్క్ విశ్వవిద్యాలయాలు ఆయన్ని గౌరవ పట్టాలతో సత్కరించాయి. వచ్చిన పురస్కారాల్లో – 1977 జెరూసలేం, మెక్సికో సాహిత్య పురస్కారాలు, 1981లో సెర్వాంటీ బహుమతి, 1984లో జర్మని పుస్తక విక్రేతల శాంతి బహుమతి, 1987లో స్పెయిన్ మెనెండెజ్ పెలాయో బహుమతి ముఖ్యమైనవి. చివరికి 1990లో నోబెల్ బహుమతి లభించింది. ఆయన సాహిత్యానికి మచ్చుతునకగా నోబెల్ బహుమతి ప్రదాతలు, ఆయన కవిత 'నేను చూస్తున్న దానికి చేస్తున్నదానికి మధ్య'ను ఉదహరించారు. పాబ్లో నెరూదాతోను, గాబ్రియల్ గార్సియా మార్క్వేజ్‌తోనూ, సాహిత్యపరంగా ఎంత దగ్గరతనమున్నా రాజకీయ కారణాలతో వైరుధ్యాలుండేవి. అప్పుడు రాసినదే ఈ కవిత. ఆయన సమగ్ర సంపుటి 1994లో వచ్చింది. 1933 నుండి 40కి పైగా పుస్తకాలొచ్చాయి. వీటిల్లో ఎక్కువ భాగం కవిత్వం, తతిమ్మావి వ్యాసాలు, నాటకాలు, ఉత్తరాలు వగైరా.

పాజ్ రెండు పుస్తకాలు 'భారతదేశ కాంతి ఇంకా రెండు ఉద్యానవనాల వృత్తాంతం', '1952–1955 మధ్య భారతదేశం నుండి కవితలు', 1997లో వచ్చాయి. 'భారతదేశం కాంతి ఇంకా రెండు ఉద్యానవనాల వృత్తాంతం' అన్న వ్యాస సంపుటిలో భారతదేశంలో ఉన్న తక్కువ సమయం (1960–1968) తన జీవితాన్ని అత్యంత ప్రభావితం చేసిందిగా ఆయన రాసుకున్నారు. తన మాతృదేశాన్ని పరీక్షించుకునేందుకు భారతదేశం ఒక మంచి అద్దం అని పాజ్ బలంగా నమ్మారు.

**91.** పాజ్ మాతృమూర్తి పేరు :

(1) ఎలెనా గార్లోని (2) మారీ జోస్ ట్రామిని

(3) గాగ్రో (4) జోసెఫెనాలోజానో

**92.** పుస్తక విక్రేతల శాంతి బహుమతి పొందిన సంవత్సరం :

(1) 1984 (2) 1969 (3) 1984 (4) 1987

**93.** పాజ్‌కు నోబెల్ బహుమతి లభించిన సంవత్సరం :

(1) 1990 (2) 1987 (3) 1981 (4) 1980

www.careerindia.com

CAREERINDIA

94. పాజ్ రచనలను ఇంగ్లీషులోకి అనువదించినవారు :

(1) గాంధీ (2) మార్టిన్ లూథర్ కింగ్
(3) ఎలియట్ వెయిన్ బెర్గర్ (4) మారీజోన్ ట్రామిని

95. స్పానిష్ అంతర్యుద్ధం తీవ్రమైన సంవత్సరం :
(1) 1937 (2) 1938 (3) 1959 (4) 1950

96. పాజ్ మెక్సికో దౌత్య సంబంధ విభాగంలో ఎప్పుడు చేరారు ?
(1) 1962 (2) 1945 (3) 1971 (4) 1990

97. పాజ్ భారతదేశంలో మెక్సికో రాయభారిగా ఉన్న కాలం :
(1) 1971 - 72 (2) 1962 - 1968 (3) 1969 (4) 1976

98. 'లోపలి వృక్షం' వెలువడిన సంవత్సరం :
(1) 1937 (2) 1957 (3) 1976 (4) 1984

99. పాజ్ గూగ్గెన్ హైం ఫెలోషిప్ పొందిన సంవత్సరం :
(1) 1938 (2) 1944 (3) 1950 (4) 1937

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన పద్యభాగమును చదివి 100 నుండి 105 వరకు గల ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.**

అనయంబున్ శ్రుతవంతుఁడై వినుత శిష్టాచారమార్గంబులం
జను పుణ్యాత్ముఁడు దుర్గముల్ గడచి ప్రజ్ఞాహర్మ్యసంరూఢుఁడై
కనుచుండుం బటు మోహపంకజలమగ్నం బైన లోకంబు వీఁ
క నధోభాగమునందు డింది కడుదుఃఖం బొందఁగా నవ్వుచున్

100. పద్యంలో యతి ఏయే అక్షరాలకు చెల్లుతుంది :

(1) 1 - 11 అక్షరాలు (2) 1 - 14 అక్షరాలు (3) 1 - 13 అక్షరాలు (4) 1 - 10 అక్షరాలు

101. పద్యంలోని గణముల క్రమం :

(1) భ-ర-న-భ-భ-ర-వ (2) స-భ-ర-న-మ-య-వ
(3) మ-స-జ-స-త-త-గ (4) న-జ-భ-జ-జ-జ-ర

102. 'పుణ్యాత్ముఁడు' ఏ సంధి ?

(1) సవర్ణదీర్ఘ సంధి (2) యణాదేశ సంధి (3) వృద్ధి సంధి (4) యడాగమం

www.careerindia.com

CAREERINDIA

**103.** పద్యంలో గల అలంకారము :

(1) ఉపమాలంకారము (2) రూపకాలంకారము

(3) దృష్టాంతాలంకారము (4) నిదర్శనాలంకారము

**104.** 'అనయంబున్' పదానికి అర్థము :

(1) నయముకానిది (2) కన్నుకానిది (3) ఎల్లప్పుడును (4) అవినయము

**105.** దుర్గము అనగా :

(1) దుర్గమనము (2) దూరగమనము (3) కోట (4) రాజధాని

**106.** విద్యార్థులపై, ఉపాధ్యాయులు, సామగ్రి పరీక్షలు, మూల్యాంకనాల ప్రభావాన్ని ఇలా వ్యవహరించవచ్చు :

(1) కార్పస్ ప్రభావం (2) వాష్‌బాక్ ప్రభావం (3) తరగతిగది ప్రభావం (4) రీఇన్‌ఫోర్స్‌మెంట్

**107.** పాఠశాలలు అదనపు ద్విభాషా వాదాన్ని అనుసరించాలి ఎందుకంటే :

(1) పిల్లవాడి భాషా సంస్కృతులను విలువైందిగా చూడటం కోసం

(2) ద్వితీయ భాషగా ఆంగ్లం బోధించటానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది

(3) విద్యార్థి భాషను ప్రోత్సాహిస్తుంది కానీ సంస్కృతిని కాదు

(4) ప్రథమ భాషా అభివృద్ధిని మరుగుపరుస్తుంది

**108.** భాషా ప్రకార్యాలైన తాన కల్పన, ఊనిక, స్వరం, లయ మొదలైనవాటిని ఇలా వ్యవహరించవచ్చు :

(1) కవిత్వం (2) ఛందస్సు (3) ధ్వని సంబంధి (4) ప్రాగ్మాటిక్స్

**109.** భారత దేశంలోని భాషల విషయంలో ఈ క్రింది ప్రకటనలో ఏది సరైనది కాదు ?

(1) రాజ్యాంగం ప్రకారం ఆంగ్లం సహ అధికార భాష

(2) భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూలులోని జాబితా ప్రకారం ఇరవైరెండు భాషలున్నాయి

(3) సంస్కృతం ఆధునిక భారతీయ భాష

(4) భారత ఉపఖండంలో హిందీ మాట్లాడే భాష

**110.** భాషా తరగతి గదిలో ఉపాధ్యాయురాలి పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడి ఇచ్చిన అంశం మీద ప్రకటనను ప్రదర్శించారు. ఈ పద్ధతిలో భాష నేర్చుకోవడం అనేది ఇలా వ్యవహరించవచ్చు :

(1) సహకార అభ్యసనం (2) పోటీ తత్త్వం, శత్రుత్వం

(3) భాషా క్రీడలు (4) మార్గదర్శనం, కౌన్సెలింగ్

www.careerindia.com

CAREERINDIA

**111.** ఒక ఉపాధ్యాయురాలు తన విద్యార్థులకు రెస్టారెంట్లలో వాడే భాషను పరిచయం చేసేందుకు ఒక పని ఇచ్చింది. ఈ క్రిందివాటిలో ఆ పాఠం యొక్క లక్ష్యం ఏమిటి ?

(1) అభ్యాసకుడికి నిఘంటువు పదాలను నేర్చుకోవటం

(2) వ్యాకరణాంశాలను ప్రఖ్యాత పరచటం

(3) సెలవు గమ్యం గురించి వాచకం పరిచయం చేయటం

(4) విశ్లేషణాత్మక ఆలోచనను వృద్ధి పరచటం

**112.** భాష నేర్చుకోవడం అన్నది అది శాబ్దిక, శాబ్దికేతర అలవాటు రూపొందటం అనే ప్రక్రియ ద్వారా జరుగుతుందని ఏ విధానం విశ్వసిస్తుంది ?

(1) ఫంక్షనలిస్ట్ (2) బిహేవియరిస్ట్ (3) కాగ్నిటివిస్ట్ (4) ఇంటరాక్షనలిస్ట్

**113.** కథలో స్థల కాలాలను ఏమంటారు ?

(1) వస్తువు (2) సెట్టింగ్ (3) ఇతివృత్తం (4) క్లైమాక్స్

**114.** ఒక భాషా తరగతి గదిలో ఉపాధ్యాయురాలు కొంతమంది విద్యార్థుల బృందాన్ని విక్రయదారులుగా, ఆస్తి అమ్మకందారులుగా కొనుగోలు దారులుగ, భూస్వాములుగా, కౌలుదారుగా వ్యవహరించమని కోరి, మిగతా విద్యార్థులను వారినే గమనిస్తూ వారి సంభాషణను ఆస్వాదించమని కోరింది. ఈ కార్యకలాపాన్ని ఏమంటారు ?

(1) రోల్ ప్లే (2) డ్రామా (3) నటనా తరగతి (4) మార్గదర్శనం

**115.** ఐదవ తరగతి విద్యార్థులకు నేర్పేందుకు ఉపాధ్యాయురాలు ప్రతిదినం పత్రికలు, మెనూకార్డులు, రైలు టికెట్లులాంటి వస్తువులను తరగతి గదికి తెస్తుంది. అభ్యసనం జరిగేట్లు చూడటానికి ఆమె చేస్తున్న దేమిటి ?

(1) ఆమె బోధన వాస్తవికంగా, ఉపయోగకరంగా ఉండేందుకు ప్రామాణిక సామగ్రిని ఉపయోగిస్తున్నది

(2) బహుభాషలు నేర్చుకునేందుకు విద్యార్థులకు ఆమె సహాయ పడుతున్నది

(3) వాస్తవ జీవన పరిస్థితుల ఆధారంగా విద్యార్థులు ఆంగ్ల భాష నేర్చుకోవాలని ఆశిస్తున్నది

(4) విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నది

**116.** ఈ క్రింది వాటిలో శ్రవణం పాఠానికి సంబంధించిన ప్రణాళికలో ఏది అంత ముఖ్యమైంది కాదు ?

(1) విరామం, రికార్డింగ్ (2) స్పీడు డెలివరీ

(3) వక్తల జండర్ (4) ఎక్కువ మంది వక్తలుడటం

www.careerindia.com

CAREERINDIA

117. భారత దేశంలో బహుభాషా వాదం ఉపాధ్యాయులు దీనిని అర్థం చేసుకోవడాన్ని లక్షిస్తుంది :

(1) భావ ప్రసారం జరుగుతుంది సామాజిక సంయోగం నిర్వహింపబడుతుంది

(2) ఆధిక్య భాషలతోటి మైనారిటీ భాషలను కలుపుతుంది

(3) భిన్నత్వం గల సమాజంలో ఒక భాషా విధాన చట్రం ఏర్పరచాలి

(4) భాష గుర్తింపు, సంస్కృతి అనేవి ప్రత్యేక అస్తిత్వాలు

118. ఈ క్రింది వాటిలో ఏ భాషా నైపుణ్యం భాషా గ్రహణ కౌశలంగా వ్యవహరింపబడుతుంది ?

(1) శ్రవణం మరియు భాషణం

(2) భాషణం మరియు లేఖనం

(3) పఠనం మరియు లేఖనం

(4) శ్రవణం మరియు పఠనం

119. శ్రవణం నిమగ్నం చేస్తుంది :

(1) ధ్వనిని వినడం, ఆ ధ్వనిని యథాతథంగా డీకోడ్ చేయటం

(2) విషయాన్ని ఊహించటం

(3) విషయానికి సంబంధించి పూర్వజ్ఞానాన్ని ఉపయోగించటం

(4) ధ్వనులను గుర్తించి దానినుంచి అర్థాన్ని రాబట్టడం

120. ఈ క్రింది **కాలం A** లో ఉన్నభాషా బోధన పద్ధతులలో వాటిని అర్థం చేసుకోవటం లేదా **కాలం B** లోని సంబంధిత కార్యకలాపాతో జతపరచండి.

| | **A** | | **B** |
|---|---|---|---|
| (a) | కమ్యూనికేటివ్ భాషా బోధన | (i) | సామాజిక అంగీకారం మరియు సందర్భానికి సరిపోయిన భాషా |
| (b) | ప్రత్యక్ష పద్ధతి | (ii) | మౌన పాఠం |
| (c) | వ్యాకరణ అనువాదం | (iii) | లిఖిత సాహిత్య వాచకాలు |
| (d) | వెస్ట్ నూతన పద్ధతి | (iv) | వ్యాకరణం అనుగమ పద్ధతిలో బోధించాలి |

(1) (a)-(i), (b)-(iv), (c)-(iii), (d)-(ii)

(2) (a)-(iv), (b)-(ii), (c)-(iii), (d)-(i)

(3) (a)-(iii), (b)-(i), (c)-(ii), (d)-(iv)

(4) (a)-(ii), (b)-(i), (c)-(iv), (d)-(iii)

www.careerindia.com

CAREERINDIA

**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only. →

www.careerindia.com

CAREERINDIA

## PART–V

## LANGUAGE–II

## TELUGU

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి 121 నుండి 128 వరకూ గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

ఇద్దరు వ్యక్తుల మధ్య, రెండు వర్గాల మధ్య ఏ రకమైనా పోటీ అయినా అది వ్యక్తిగతం. దాని వలన కలిగే లాభ నష్టాలు వ్యక్తి ఇష్టం. కానీ ఆట..మాట..పాట వంటి విభాగాలలో జరిగే పోటీ వ్యక్తి గతమైనా తద్వారా ప్రదర్శితమయ్యే ప్రతిభ మూలంగా జనించే రసానుభూతి సామాజికులకు ఆనంద దాయకం. ఈ రకమైన పోటీలో ఒకరి కన్నా మరొకరు చూపే నైపుణ్యం మూలంగా ఆ కళ చరితార్థమౌతుంది. పోటీ అనేది అన్ని రంగాలలోనూ సృష్టి ఆరంభం నుండి కన్పిస్తున్నా లలిత కళల్లో ఉత్పన్నమయ్యే పోటీ సామాజికులకు ఆనందం పంచి పెట్టబడుతుంది. క్రీ.పూ. ఐదవ శతాబ్దం నుంచి గ్రీకు దేశంలో డయోనిసెస్ దేవత ఉత్సవాల్లో నాటక కర్తలైన సోఫోక్లిస్, ఎస్కిలస్, యురిపిడిస్ వంటి ప్రముఖులు ఈ పోటీలలో పాల్గొని బహుమతులు పొందినట్లు తెలుస్తుంది. దాదాపు పది నుంచి 15 వేల మంది ప్రేక్షకులు తిలకించే ఈ నాటకాలకు డయోనిసెస్ దేవత గుడి ప్రధాన పూజారితో పాటు, పలువురు ఏథెన్స్ నగర ప్రముఖులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించేచారు.

తెలుగు నాటకం పుట్టిన కొద్దిరోజులకే ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా ఈ పోటీతత్వం రాజ్యం ఏలింది. బందరుకు చెందిన పుస్తక ప్రచురణకర్త, కొనుకొలను వెంకట్రామయ్య 1914లో ధర్మవరం కృష్ణమాచార్యుల చిత్రనళీయం నాటకానికి బందరులో పోటీలను ఏర్పాటు చేశాడు. తెలుగు దేశంలో జరిగిన తొలి నాటక పోటీలుగా ఇవి చరిత్రలో నిలిచిపోయాయి. ఈ పోటీలలో ఆరు నాటక సమాజాలు పాల్గొని చిత్రనళీయం నాటకాన్ని ప్రదర్శించాయి. ఈ పోటీలలో బందరు ఇండియన్ డ్రమెటిక్ కంపెనీకి ఉత్తమ ప్రదర్శన, ఆ సమాజానికే చెందిన వెంపటి వేంకటేశ్వర్లుకు ఉత్తమ నటుడూ, ముప్పిడి జగ్గరాజు పోషించిన దమయంతి పాత్రకు ఉత్తమనటి అవార్డులు లభించాయి. ఈ పోటీలు విజయవంతమైన స్ఫూర్తితో వెంకట్రామయ్య 1915లో ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణ శాస్త్రి రసపుత్ర విజయం నాటక పోటీలను ఏర్పాటు చేశాడు. ఈ పోటీలలో బందరు రాయల్ థియేటర్‌కు ఉత్తమ ప్రదర్శన బహుమతితో పాటు ఈ సమాజ నటులైన ముంజులూరి కృష్ణరావు (దుర్గాదాసుపాత్ర), పింగళి లక్ష్మీకాంతం (రాజసింహుని పాత్ర)లకు ఉత్తమ నటుల బహుమతులు లభించాయి. 1916లో వడ్డాది సుబ్బారాయుడు వేణీ సంహారం నాటక పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో బందరు రాయల్ థియేటర్‌కే ఎక్కువ బహుమతులు లభించాయి. దుర్యోధనుని పాత్ర బహుమతిని బి.టి.నరసింహాచార్యులు, పింగళి వీరయ్యలకు సంయుక్తంగా ప్రకటించారు. కానీ ఈ బహుమతిని అందుకోవడానికి నరసింహాచార్యులు తిరస్కరించడంతో వివాదం రాజుకొని పరిషత్తు రసాభాసగా మిగిలింది. బహుమతి ప్రదానం జరగలేదు.

నాటక పోటీల నిర్వహణాభిలాష ఇతర పట్టణాలకు కూడా పాకింది. 1917లో గుంటూరులో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు జరిగాయి. ఈ పోటీలకు హరిశ్చంద్ర పాత్రకు అఖండ కీర్తి ప్రతిష్ఠలార్జించిన హరిప్రసాద రావు న్యాయనిర్ణేతగా వ్యవహరించాడు. బందరు నాటక సమాజానికి చెందిన డి.వి. సుబ్బారావు ఉత్తమ నటునిగా బహుమతి పొందాడు. 1917 నుంచి 1921 వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో గయోపాఖ్యానం, కనకతార, పాదుకా పట్టాభిషేకం నాటకాల పోటీలను నిర్వహించారు. 1921లో విజయవాడలో జరిగిన చింతామణి నాటక పోటీలలో పలు సమాజాలు పాల్గన్నాయి. పోటీల ఆరంభదశలో ప్రస్తుత విధానానికి భిన్నంగా నిర్వహకులు ఒక నాటకాన్ని ఎంపిక చేసి, దానికే పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శనతోపాటు, ఆ నాటకంలోని ప్రధానమైన పాత్రలకు బహుమతులు ప్రదానం చేశారు.

CAREERINDIA

1919లో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సర్వేపల్లి రాధాకృష్ణ, జయపూర్ సంస్థాన మహారాజు రాజా విక్రమదేవవర్మ సహకారంతో విశాఖ ప్రాంతంలోని కళాకారులను, కళాసంస్థలను ఒక తాటి మీద నడపాలనే సదుద్దేశంతో విశాఖ పట్టణాంధ్ర నాటక కళాపరిషత్తును స్థాపించారు. ఒకే నాటకానికి పోటీలను నిర్వహించే విధానానికి భిన్నంగా నాటక సమాజాలు తమకు నచ్చిన నాటకాన్ని పోటీలలో ప్రదర్శించ వచ్చుననే సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. బహుమతులను వెండి, బంగారు కప్పులు కాకుండా నగదు రూపంలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గనడానికి రాష్ట్రంలోని ఎన్నో సమాజాలు ఉత్సాహం చూపాయి. కళను పోటీలతో కొలవడం దారుణమని, ఇది కళను అవమానించడమని కొందరు సుదీర్ఘ ప్రకటన చేశారు. ఈ సమయంలో స్వాతంత్ర్య పోరాటం తారాస్థాయికి అందుకొంది. బ్రిటిష్ వారు అణచివేత చర్యల పేరున దారుణ మారణ కాండ చేశారు. ఇటువంటి వాతావరణంలో పోటీలు జరగక పోయినా, వారు నిర్దేశించిన నిబంధనావళి ఇప్పటికీ అమలులో ఉండడం విశేషం. 1923 జనవరిలో మల్లాది విశ్వనాథ కవిరాజు నాయకత్వంలో గంజాం మండల ఆంధ్ర నాటక కళాపరిషత్తును స్థాపించి పోలాకీ అనే గ్రామంలో నాటక పోటీలను నిర్వహించారు. ఇది నాటక పరిషత్తు ప్రస్థానంలో తొలిదశగా చెప్పవచ్చు.

**121.** దుర్గా దాసు పాత్రను పోషించినవారు :

(1) బి.టి. నరసింహాచార్యులు (2) సర్వేపల్లి రాధాకృష్ణన్

(3) మల్లాది విశ్వనాథ కవిరాజు (4) ముంజులూరి కృష్ణరావు

**122.** విజయవాడలో ఏ నాటక పోటీలు జరిగాయి :

(1) చింతామణి నాటక పోటీలు (2) చిత్రనళీయ నాటక పోటీలు

(3) సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు (4) రసపుత్ర విజయ నాటక పోటీలు

**123.** గంజాం మండల ఆంధ్ర నాటక పరిషత్తును స్థాపించినవారు :

(1) మల్లాది విశ్వనాథ కవిరాజు (2) మహారాజు విక్రమ దేవవర్మ

(3) బలిజేపల్లి లక్ష్మీకాంత కవి (4) ధర్మవరం రామకృష్ణమాచార్యులు

**124.** సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు జరిగిన సంవత్సరం :

(1) 1914 (2) 1915 (3) 1916 (4) 1917

**125.** హరిశ్చంద్ర నాటక పోటీలకు న్యాయ నిర్ణేత :

(1) ధర్మవరం రామకృష్ణమాచార్యులు (2) డి.వి. సుబ్బారావు

(3) హరిప్రసాద రావు (4) వెంపటి వెంకటేశ్వర్లు

**126.** దుర్యోధనుని పాత్ర బహుమతిని తిరస్కరించినవారు :

(1) బి.టి. నరసింహాచార్యులు (2) పింగళి వీరయ్య

(3) బలిజేపల్లి లక్ష్మీకాంతకవి (4) డి.వి. సుబ్బారావు

www.careerindia.com

CAREERINDIA

**127.** దమయంతి పాత్రను పోషించినవారు :

(1) ముప్పిడి జగ్గరాజు (2) పింగళి లక్ష్మీకాంతం

(3) ముంజలూరి కృష్ణరావు (4) బి.టి. నరసింహాచార్యులు

**128.** రసపుత్ర విజయం నాటక పోటీలను ఏర్పాటు చేసిందెవరు ?

(1) కొనుకొలను వెంకట్రామయ్య (2) ధర్మవరం రామకృష్ణమాచార్యులు

(3) ముప్పిడి జగ్గరాజు (4) ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణ శాస్త్రి

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి 129 నుండి 135 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1931 నుండి 1943 వరకూ పదమూడు సినిమాలలో నటించిన ఖుర్షీద్ సినిమా పాటలపై తనదైన ముద్ర వేసింది. 1947లో పాకిస్తాన్ వెళ్ళిపోయిన ఖుర్షీద్ అప్పటి ఆనవాయితీ ప్రకారం తన పాటలు తానే పాడుకునేది. కానీ ఖుర్షీద్‌కు సంగీతంలో ఎటువంటి శిక్షణ లేదు. ఆమె స్వరం మరీ బలహీనంగా ఉండేది. పాటలు విన్నవారికి శాంతిగా అనిపించేది. ఆమె పెద్దగా హై పిచ్‌లో పాడగలిగేది కాదు. అందుకే ఆమె తన గాన ప్రతిభ వల్ల కాక స్వరమాధుర్యం వల్లనే చక్కటి గాయనిగా గుర్తింపు పొందింది. ఆమె దీర్ఘంగా రాగాలు తీయగలిగేది కాదు. ఎప్పుడైనా రాగం తీయవలసి వస్తే స్వరంలో వణుకు స్పష్టంగా తెలిసేది. పాటలు ఎలా పాడమంటే అలా పాడేది తప్ప, గాయనిగా తనవైపు నుంచి బాణీకి ప్రత్యేకతను ఆపాదించగలిగేది కాదు. అందుకే ఖేమ్‌చంద్ ప్రకాశ్ 'ముంతాజ్ (1943)' సినిమాలో 'దిల్ కో ధడ్‌కన్ బనాలియా' పాటలో ఖుర్షీద్ ఒక పాదం పాడగానే, దానికి అనుబంధంగా వాయిద్యాలతో పాటను సుందరం చేయాలని ప్రయత్నించాడు. అయితే, తన పాటలు తానే పాడుకునేది కాబట్టి ఆమెను నేపథ్య గాయనిగా పరిగణించే వీలు లేదు.

అమీర్ బాయి కర్ణాటకి నటిగా తెరపైకి వచ్చినా గాయనిగానే ఆమెను సినీ ప్రపంచం గుర్తుంచుకుంటుంది. 1940 నుంచి 1950 నడుమ ఆమె దాదాపు 225 పాటలు పాడింది. ఆ కాలంలో గొప్ప హిట్ పాటలు పాడింది. కిస్మత్ (1943) సినిమాలో 'ధీరే ధీరే ఆరె బాదల్', రతన్ (1944) సినిమాలో 'మిల్ కే చిఛడ్ గయే అఖియాన్', సమాధి (1950)'లో 'గోరే గోరే ఓ బాన్కే చోరే' వంటి హిట్ పాటలు పాడింది అమీర్ బాయి కర్ణాటకి. ఈమె కుడా శిక్షణ పొందిన గాయని కాదు. ఆమె స్వరం శక్తివంతమైనది. ఈమె పాటల్లో భావాన్ని స్పష్టంగా వ్యక్తపరిచేది. పాటల్లో పదాలను కాస్త నెమ్మదిగా ఉచ్ఛరించటం ద్వారా గొప్ప ప్రభావాన్ని సృజించేది. 'కిస్మత్' సినిమాలో 'ఘర్ ఘర్ మే దివాలీ' పాటలో పలు భావాలను ఒకేసారి సమర్థవంతంగా పలికించి మెప్పించింది. అయితే 1940 దశకం చివరికి వచ్చేసరికి ఈమె కుటుంబపరంగా వ్యక్తిగత సమస్యలలో చిక్కుకుంది. పాటల పై దృష్టి పెట్టలేకపోయింది. దాంతో నెమ్మదిగా సినీ పరిశ్రమకు దూరమయింది. కానీ విశ్లేషకులు లత తెరపైకి రావటం, అమీర్ బాయి కర్ణాటకి కెరీర్‌ను దెబ్బ తీసిందని వ్యాఖ్యానిస్తారు. కానీ అది పొరపాటు. 1950లో 'సమాధి' సినిమాలో లత 'గోరెగోరె' పాటను అమీర్ బాయి కర్ణాటకితో పాడే సమాయనికి అమీర్ బాయి వ్యక్తిగత సమస్యల వల్ల పాటలను తగ్గించింది. సి. రామచంద్ర సంగీత దర్శకత్వం వహించిన ఈ పాటలో నాయిక నళినీ జయవంత్‌కు లత, కుల్దీప్ షార్‌కు అమీర్ బాయి పాడారు. సాధారణంగా మన సినిమాలలో నాయికకు పాడే స్వరం నెంబర్ వన్ గాయనిది అయి ఉంటుంది. అంటే, అప్పటికే లత అగ్రస్థాయి గాయనిగా పరిగణించబడుతోందన్నమాట.

www.careerindia.com

బెంగల్‌కు చెందిన గాయని అయినా నటి కానన్ దేవి పాటలో బెంగాలీ యాస కనబడేది కాదు. ఆమె స్వరం బలమైనది. హైపిచ్‌లో కీచు గొంతు వచ్చేది కాదు. 'విద్యావతి (1938)' సినిమాలో 'డోలే హృదయ కీ నయ్యా' పాటలో ఆమె హైపిచ్‌లో అద్భుతంగా పాడింది. 'లగాన్ (1943)'లో 'హమారీ లాజ్' పాట, 'హాస్పిటల్' సినిమాలో 'జరా నైనోంసే నైనా' పాటలో హైపిచ్ నుంచి హఠాత్తుగా లోపిచ్‌కు సులభంగా, ఎలాంటి ప్రయాస లేకుండా దిగుతుంది ఆమె స్వరం. 'తరానా' కూడా అద్భుతంగా పాడగలదని 'విద్యావతి' సినిమాలోని 'అంబువా కి డాలీ' పాట నిరూపిస్తుంది. అలాగే, 'జవాబ్ (1942)'లో 'తుఫాన్ మెయిల్, దునియా యే దునియా' లాంటి వేగవంతమైన పాటలను కూడా సులభంగా పాడగలదు కానన్ దేవి. అయితే ఆమె పాటలు సినిమాను దాటి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని సంతరించుకోలేదు. కానీ 1946 వచ్చేసరికి కానన్ దేవి ప్రభావం, ప్రాధాన్యం తగ్గిపోయాయి.

జోహ్రాబాయి అంబాలేవాలి 'రతన్ (1944)' సినిమాలో 'అఖియ మిలాకే', 'రుమ్ ఝుమ్ బర్సే బాదర్‌వా' పాటలతో అగ్రశ్రేణి గాయనిగా గుర్తింపు పొందింది. 1941 నుండి 1950 నడుమ 1229 పాటలు పాడింది జోహ్రాబాయి. జోహ్రాబాయి కూడ పాట పాడటంలో శిక్షణ పొందలేదు. ఆమె స్వరం వేగవంతమైన పాటల్లో అందంగా ధ్వనించటంతో సంగీత దర్శకులు ఆమెతో వేగవంతమైన పాటలు పాడించేందుకే ఉత్సాహం చూపారు. దాంతో ఆమెకు బాణీని అనుసరించి స్పష్టంగా పాడటం తప్ప తన ప్రతిభను ప్రదర్శించి, పాటకు మెరుపులు అద్దే వీలు చిక్కలేదు. అయినా సరే తనకున్న పరిమిత పరిధిలో అక్కడో పదాన్ని, ఇక్కడో పదాన్ని విభిన్నంగా ఉచ్చరించటం ద్వారా, పాటలో అభినయాన్ని ప్రదర్శించాలని ప్రయత్నించింది జోహ్రాబాయి. 'జీవన్ (1944)' సినిమాలో 'నైనోమే నైనా మత్ డాల్', 'చంద్రలేఖ (1948)'లో 'మేరా హుస్న్ లూట్ లియా' వంటి పాటలు ఇందుకు చక్కని ఉదాహరణలు. 'సమఝ్ లో నజర్ కే ఇషారే' (కశ్మీర్), 'క్యా బతాయే కిత్నీ హస్రత్' (నాటక్), 'ఫిర్ ఆహ్ దిల్‌సే నిక్‌లీ' (మేలా) వంటి 'గజల్స్'ను అద్భుతంగా పాడింది జోహ్రాబాయి. కానీ సంగీత దర్శకులు ఆమెను వేగవంతమైన పాటలకే అధికంగా పరిమితం చెయటంతో, విభిన్నమైన పాటలు పాడగలిగి ఉండి కూడా కొన్ని రకాల పాటలకే పరిమితమయింది జోహ్రాబాయి. ఈమె 1953లో సినిమాలలో పాడడం నుంచి విరమించుకుంది.

సురయ్య 'తాజ్‌మహల్' సినిమాతో 1941లో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే సురయ్య ప్రధానంగా తన పాటలు తానే పాడుకునేది. దాంతో నేపథ్య గాయనిలు ఎవరితోనూ ఆమెకు పోటీ లేదు. గాయనిగా తనదైన ప్రత్యేకమైన గుర్తింపును సాధించింది. నటిగా పేరు ప్రఖ్యాతలు పొందింది. ఆరంభంలో 'స్టేషన్ మాస్టర్' (1942) సినిమాలో నేపథ్య గాయనిగా పాడింది. 'శారద' సినిమాలో 'మెహ్తాబ్'కు 'పంఛీ జా పీఛే రహాహై బచ్ పన్' అనే పాటను పాడింది. కానీ నటిగా పేరు సాధించిన తర్వాత ఆమె తన పాటలు మాత్రమే పాడుకుంది. అంటే ఎందరు నేపథ్య గాయనిలు వచ్చినా ఆమెకు ఎవరితోనూ పోటీలేదు. ఎవరికీ ఆమే పోటీ కాదు.

రాజ్‌కుమారి సైతం తన పాటలు తానే పాడుకునే నటిగా సినీ రంగంలో అడుగుపెట్టింది. కానీ 1938 నుండి ఆమె నటనకు స్వస్తి చెప్పి నేపథ్య గానం వైపు దృష్టి పెట్టింది. రాజ్‌కుమారికి శాస్త్రీయ సంగీతంలో ప్రవేశం ఉంది. ముఖ్యంగా 'టప్ప' పాటల గానంలో శిక్షణ పొందింది. దాంతో రాగాలు తీయగలదు, 'పల్టా'లు పాడగలదు. నాటకాలలో మైకు లేకుండా హైపిచ్‌లో పాడే అలవాటు ఉండడంతో హైపిచ్‌లో పాటలు పాడటంలో ఆమెకు ఎలాంటి సమస్య లేదు. అయితే ఆమె స్వరం పలు రకాల భావాలను పలకగలిగేది కాదు. ముఖ్యంగా పాటలో 'నాసల్ టోన్' రావటం ఇబ్బంది కలిగించేది. ఓ ఇంటర్వ్యూలో స్వయంగా ఆమె 'పాటలు పాడటంలో నా పరిధి పరిమితం' అని చెప్పింది. అయితే 1950 దశకం ఆరంభం నుంచీ ఆమె పాటలు పాడటం తగ్గించింది. 1950 చివరికల్లా ఆమె స్వరం సినిమాల్లో వినిపించటం మానేసింది.

www.careerindia.com

CAREERINDIA

**129.** ధీరె ధీరె ఆరె బాదల్ పాట' ఏ సినిమాలోది ?

(1) సమాధి (2) రతన్ (3) కిస్మత్ (4) ముంతాజ్

**130.** తన సినీ ప్రయాణాన్ని తాజ్‌మహల్‌లో ప్రారంభించింది :

(1) సురయ్య (2) జోహ్రాబాయి (3) లతా మంగేష్కర్ (4) కానన్ దేవి

**131.** 'విద్యావతి' సినిమా ఎప్పుడు విడుదలైంది ?

(1) 1950 (2) 1944 (3) 1940 (4) 1938

**132.** 'నైనోమే నైనా మత్‌డాల్' పాట ఏ సినిమాలోది ?

(1) జీనన్ (2) చంద్రలేఖ (3) రతన్ (4) తాజ్‌మహల్

**133.** 'డోలే హృదయ్‌కీ నయ్యా' పాటను పాడింది :

(1) ఖుర్షీద్ (2) లతా మంగేష్కర్ (3) కానన్ దేవి (4) జోహ్రాబాయి అంబాలేవాలీ

**134.** 1229 పాటలు పాడిందెవరు :

(1) కానన్ దేవి (2) ఖుర్షీద్ (3) జోహ్రాబాయి (4) అమీర్ బాయి

**135.** 'పల్లాలు' పాడగల గాయని :

(1) సురయ్య (2) రాజ్‌కుమారి (3) జోహ్రాబాయి (4) ఖుర్షీద్

**136.** ఈ క్రిందివాటిలో ఏ టూల్ అసంఖ్యాకంగా ఏకకాలిక, ఏక కాలకం కాని ఆన్‌లైన్ బోధనకు అవకాశం కల్పిస్తుంది ?

(1) పాఠ్యపుస్తకం (2) రైల్వేటికెట్ (3) టెలివిజన్ (4) పోర్‌లెట్

**137.** ఫార్మేటెన్ అసెస్‌మెంట్‌లో ఏ సాధనం ఆదర్శ ప్రాయం కాదు ?

(1) అసైనమెంట్ (2) పేపర్ పెన్సిల్ పరీక్ష

(3) ప్రాజెక్టు (4) తరగతి గది ప్రెజెంటేషన్

**138.** భాష నేర్పేందుకు అనుదిన వస్తువులను వాడటాన్ని ఏమని వ్యవహరించాలి ?

(1) రియాలియా (2) భాషా క్రీడలు (3) బోధనా సామగ్రి (4) వాచకం

**139.** భాషా విషయంగా విద్యా విధానంలో భారతదేశం త్రిభాషా సూత్రం దేనిని ప్రోత్సాహించేందుకు ప్రయత్నిస్తుంది ?

(1) బహుభాషా విద్య (2) ఏక భాషా విద్య

(3) ద్విభాషా విద్య – హిందీపై దృష్టి (4) మాతృభాషా ప్రాతిపదికపై బహుభాషావాదం

www.careerindia.com

140. టాప్‌డౌన్ ప్రాసెసింగ్‌లో ఈ క్రిందివాటిలో ఏది సరైనది కాదు ?

(1) శ్రోతలు వారి నేపథ్య జ్ఞానం పై ఆధారపడతారు

(2) ఉద్దేశిత అర్థం గురించి శ్రోతలు ఊహా చేస్తారు

(3) శ్రోతలు వారి ప్రాపంచిక జ్ఞానం ఉపయోగిస్తారు

(4) శ్రోతలు ప్రతిపదం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది

141. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఎప్పుడు జరుపుతారు ?

(1) జనవరి 1 (2) 14 ఫిబ్రవరి (3) 21 ఫిబ్రవరి (4) 13 ఏప్రిల్

142. నీ స్నేహితుడైన సహోద్యోగికి నీవు ఇ-మెయిల్ రాయిదలిస్తే ఏ తరహా మెయిల్ పంపుతావో గుర్తించండి.

(1) అనౌపచారిక (2) ఔపచారిక (3) వ్యాపార (4) కరస్పాండెన్స్

143. బోధన అభ్యసన క్రమం అంతటా అసెస్‌మెంట్ జరుగుతుంది ఎందుకంటే విద్యార్థి అభ్యసన అవగాహనను స్పష్టపరచుకునేందుకు దీనిని ఏమంటారు ?

(1) అభ్యసనం కొరకు అసెస్‌మెంట్ (2) అభ్యసనం యొక్క అసెస్‌మెంట్

(3) అభ్యసనంలో అసెస్‌మెంట్ (4) అభ్యసనంగా అసెస్‌మెంట్

144. ఒక ద్వితీయ భాషా తరగతిలో ఉపాధ్యాయురాలు 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే ఆడియోను వినిపించింది. ఆ తరువాత కొన్ని ప్రశ్నలతో కుడిన పత్రాన్ని విద్యార్థులకు ఇచ్చి ఇవ్వబడిన ఐచ్ఛికాలలో సరైన వాటిని టిక్ చేయుమనికోరింది. ఈ పాఠం యొక్క లక్ష్యం అభ్యాసకుడిని ఏం చేస్తుంది.

(1) ఆరోగ్యం మీద పాఠం వినేట్లు చేస్తుంది

(2) అభ్యాసకులను పనిలో ఉంచుతుంది

(3) వినేట్లుగా భావాలను విశ్లేషించేట్లుగా చేస్తుంది

(4) ఆరోగ్యం, సంపదల మీద పాఠంను కంఠతా పట్టేలా చేస్తుంది

145. భాష నేర్చుకోవటంలో దోషాలు అనే విషయంగా ఈ క్రిందివాటిలో ఏది సరైనది కాదు ?

(1) భాష నేర్చుకునే క్రమాన్ని దోషాలు మరుగుపరుస్తాయి

(2) దోషాలు ఎల్లప్పుడు చెడ్డవికావు, నేర్చుకోవటంలో సహాయకాలు

(3) భాష నేర్చుకునే క్రమానికి దోషాలు చాలా కీలకమైనవి

(4) ద్వితీయ భాషా సము పార్జనా క్రమాన్ని అర్థం చేసుకోవడానికి దోషాలు దోహదకారులు

CAREERINDIA

**146.** భాషా విద్యలో సృజనాత్మకత అంటే :

(1) ఓపెన్ ఎండెడ్ తరగతి గది కార్యకలాపాలు విభిన్న అన్వయాలకు, సమాధానాలు ఆధారమిస్తాయి

(2) ఏదైన విషయం అర్థం చేసుకోవడానికి భిన్న విషయాలకు సంబంధించిన అంశాలు కలపటం

(3) కొత్త బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ తరగతి గది కార్యకలాపం

(4) తరగతి గది సామగ్రిని భావ ప్రసారంలో భాషా బోధనకు ఉపయోగించటం

**147.** అభ్యాసకులను భాషకు గురయ్యేట్లు చేయాలి. వారు చేసే పొరపాట్లు ఆధారాలు నేర్చుకోవటం అనేది జరుగుతుందని చెప్పటానికి అవగాహన ఏ బోధనా విధానాన్ని సూచిస్తుంది .

(1) బిహేవియరిస్టు (2) కాగ్నిటివిస్టు (3) హ్యూమనిస్టు (4) సైకోఎనలిస్టు

**148.** ఈ క్రింది వాటిలో ఏ ప్రకటన సరియైనది ?

(a) డిస్‌లెక్సియా అనేది ఒక పఠన వైకల్యం
(b) డిస్‌గ్రాఫియా అనేది లేఖన వైకల్యం
(c) డిస్‌గ్రాఫియా అనేది పఠన వైకల్యం
(d) డిస్‌లెక్సియా అనేది లేఖన వైకల్యం

(1) (a) మాత్రమే ఒప్పు
(2) (b) మరియు (d) మాత్రమే ఒప్పు
(3) (a) మరియు (b) రెండు సరైనవి
(4) (c) మరియు (d) రెండూ సరైనవి

**149.** రీటా అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఆంగ్లం నేర్పేందుకు దృశ్యసాధనాలు భాషా క్రీడలను వాడుతుంది. ఏ బోధనా సూత్రాన్ని రీటా అను ప్రయుక్త పరుస్తోంది ?

(1) సహజక్రమ సూత్రం
(2) అభ్యాసము, అలవాటుగా మారటమనే సూత్రం
(3) ప్రేరణ, ఆసక్తి సూత్రం
(4) జీవితంతో అనుసంధించుకునే సూత్రం

**150.** జంతువులను ప్రధాన పాత్రలుగా గలిగి ఉండి ఒక నీతిని బోధించే కథను ఏమంటారు ?

(1) ఫాంటసీ (2) ఫేబిల్ (3) సైన్స్ ఫిక్షన్ (4) ట్రావెలాగ్

- o O o -

www.careerindia.com

CAREERINDIA

SPACE FOR ROUGH WORK

www.careerindia.com

### క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టిలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టిలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

www.careerindia.com

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें। *परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room. *The candidates are allowed to take away this Test Booklet with them.***

www.careerindia.com